# ఇచ్చట టైపు చేయబడును

ఉదయం తొమ్మిది గంటలకు, జంక్షన్‌లో మెడికల్ షాపు ముందు ఒక సైకిల్ ఆగింది. సైకిల్ పై నుంచి ఒక జాన కడుపు దిగింది.

జాన కడుపు మీద బెల్టు నిలవలేదు గాబట్టి బొడ్డుకి జానెడు దిగింది. ఆ బెల్టు గంజి పట్టిన ఆఫ్ ఫేంటుని జారకుండా నొక్కిపట్టి వుంచింది. మడత నలగకుండా స్టిఫ్‌గా, పొగరుగా నిక్కబొడిచి వున్న ఆ ఫేంటు లోంచి కాళ్లు పెద్ద మానుల్లా దిగి వున్నాయి మానుకి గొంగళి పురుగులు పాకినట్టు నల్లనల్లగా, ఒత్తు ఒత్తుగా వెంట్రుకలున్నాయి. కాళ్ళకి ఇంతేసి ఇనప బూట్లున్నాయి. ఆ బూట్లు షాపు మెట్లెక్కాయి. వరండా తగిలింది. ఎదురుగా వున్న మందుల కౌంటర్ దగ్గరికి వెళ్ళకుండా వరండాలో 'లెఫ్ట్ టర్న్' కొట్టేయి. కొట్టి నాలుగైదు గజాల దూరం మార్చ్ చేసి ఆగేయి.

ఫేంటు టేబుల్ని ఢీ కొట్టింది. టేబుల్ పైనున్న మిషను బెదిరి అంతవరకూ టప్ టప్ టప్ప టప్ అంటున్నదల్లా అనడం మానేసింది. టైపు కొడుతున్న వేళ్ళు కరెంట్ షాక్ తినేశాయి.

ఆ వేళ్లు సుబ్బయ్యవి. ఆ టేబులు సుబ్బయ్యది. ఆ టైపు మిషను సుబ్బయ్యది. అక్కడ 'ఇచ్చట టైపు చేయబడును' అనే బోర్డు వుంది. అదీ సుబ్బయ్యదే. కాని ఆ వరండా మాత్రం సుబ్బయ్యది కాదు. కాదు గాబట్టే ఆ వరండాలో ఒకచిన్న మూలకి నలభై రూపాయలద్దె, మెడికల్ షాపు ఓనర్ వరాల్రాజుకి కడుతున్నాడు.

సుబ్బయ్య లేచి నిలబడి బూట్లకి, కాకీబట్టలకి, బెల్టుకీ, ఎర్రటో
అన్నిటికీ కలిపి ఏకంగా, వినయంగా ఒకే ఒక నమస్కారం చేశేడు.

"కొన్ని కాయితాలు టయిపు సెయ్యాల" అన్నాడు నమస్కారా
జవాబుగా పోలీసు.

"ఎంతమాట. తప్పకుండా సార్"

టేబుల్ పై ఓ పది కాగితాలు పడేశాడు పోలీసు.

"ఒక్కో కాయితం మూడేసి కాపీలు తీయాల"

"చిత్తం తప్పకుండా....కూర్చోండి" అంటూ చిన్న బల్ల చూ
చేడు సుబ్బయ్య. ఆ బల్లసుబ్బయ్యది కాదు. ఓనర్ వరాల్రాజుది. ఆ బల్ల
అద్దె వరాల్రాజు ఎంచేతో అడగలేదు గాని, అడిగితే అద్దె కట్టేసే తత్వ
సుబ్బయ్యది.

"కూకోడానికి టయిమెక్కడిదయ్యా సామీ. యమా అరిజెంటన
మాట. యస్సయి ఒకలమీద కూకుంటు — బేగ, జల్దీగ టయి
చేయించుకు పార్రా అన్జెప్పి. అంసేత బేగ, జల్దీగ కానిచ్చేయ్"

బాగుంది! బేగ. జల్దీగ కానిచ్చేయడానికి తనేం కాళీగా లేడు. చే
నిండా పనివుంది. ఎవరో పాతిక కాగితాలిచ్చి అర్జెంటర్జెంట్ ప
మధ్యాన్నంకల్లా కావాలి, మళ్ళీ వస్తానని చెప్పి, వెళ్ళిపోయేడు. పె
బేరమది అదే చేస్తున్నాడు అర్జెంటుగా సుబ్బయ్య.

అయితే అందరి అర్జెంటు వేరు. అధికారుల అర్జెంటు వేరు!

అంచేత పోలీసు బాబు తొందర పెట్టడంతో చేస్తున్న ప
మధ్యలో ఆపేసి, పోలీస్ పేపర్లు టప్ టప్ టప్పటప్ కానిచ్చేడు.

పోలీసు బాబిచ్చిన పది అర్జెంటు కాగితాలు అర్జెంటుగా, బేగ
జల్దీగా కొట్టేసి పోలీసుబాబు చేతిలో పెట్టేశాడు సుబ్బయ్య.

ఆ వెంటనే పైపు చేసిన కాగితాలని పట్టుకొని అర్జెంటుగా, బేగ
జల్దీగా సైకిలెక్కి వెళ్ళిపోయేడు బానకడుపు పోలీసు బాబు.

సుబ్బయ్య తెల్ల మొగం వేశాడు.

పోలీసు పేపర్లు ఎంత బేగ, జల్దీగా కొట్టినా పైను గంట ప
కుంది. వేళ్ళు నొప్పెట్టేయి. నడుం నొప్పెట్టింది. కళ్లు నొప్పెట్టేయి
చెమటలు పట్టేయి.

గంట శ్రమకి ఫలితం సున్నా అయింది.

సుబ్బయ్య యువకుడు కాడు. ఆరోగ్యవంతుడు కాడు. ఐశ్వర్యవంతుడు కాడు. కాడు గనకనే ఉద్యోగం నుంచి రిటైరయ్యేక - జీవితం నుంచి రిటైరయ్యేవరకూ సెలవు తీసుకోవల్సినవాడు తీసుకోకుండా, యింటి బాధ్యత ఇంకా మోస్తున్నాడు. బరువు ఇంకా లాగుతున్నాడు.

పరిస్థితులలా ఏర్పడ్డాయి. పెద్దకొడుకు.చిన్నకొడుకు.చిన్నకొడుకు పుట్టేటప్పటికి సంతానం ఆరుగురైంది. అంటే నలుగురు ఆడపిల్లలు! తను రిటైరయ్యేటప్పటికి పెద్దవాడికి, పెద్దదానికి మాత్రమే వివాహాలు. వాళ్ళ బతుకులు వాళ్ళు బతుకుతున్నారు. పెద్దవాడు మొదట్లో కలిసివున్నా - పెళ్ళాం, ఇద్దరు పిల్లలతో వేరే వెళ్ళిపోయేడు. అక్కడే వుంటే చికాకు అనుకున్నాడేమో రాజస్థాన్ ఎడారుల వరకూ వెళ్ళిపోయేడు. తనకు బుద్ధి పుట్టినప్పుడు నెలకి యాభయ్యో, వందో మనియార్డరు చేస్తాడు. అంతకు మించి పెద్ద కొడుకు ఇంటితో సంబంధం పెట్టుకోలేదు. తనకు రిటైరవ్వగా వచ్చిన డబ్బుతో ఇద్దరు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేయడంతో - తన డబ్బయిపోయి తిరిగి మూడువేలు అప్పు కనిపించింది. ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసెయ్యగానే సరిపోతుందా! సారె పెట్టాలి. పురుళ్ళు పోయాలి. ఎక్కడ నుంచి తెస్తాడు డబ్బు? ఇంకో ఆడపిల్లకి పెళ్ళి చేయాలి. చినోడు ఏదో తరగతి చదువుతున్నాడు. చినోడు చేతికందిరాలేదు. పెద్దోడికి రెక్కలొచ్చేయి.

ఈ పరిస్థితుల్లో సుబ్బయ్య సెకండుహేండ్ టైపు మిషనొకటి వరాలరాజు దగ్గర అప్పుచేసి కొన్నాడు. కాని వరాలరాజు వరండాలోనే 'టైపు చేయబడును' బోర్డు పెట్టేడు. ఆ బోర్డు పెట్టి ఏడాదిన్నర అయింది. 'ఫర్వాలేదు. అప్పటినుంచీ రోజులు బాగానే సాగుతున్నాయి'- అనేకన్నా సరిపెట్టుకోవడం జరుగుతోంది అనడం సబబు.

రోజూ ఉదయం నుంచీ రాత్రి తొమ్మిది, పదిదాకా అలా టైపు కొడుతుంటే వేళ్ళు పీకేస్తున్నా, నడుం లాగేస్తున్నా, నీరసం, నిస్సత్తువ ఉప్పెనలా ముంచుకొస్తున్నా సుబ్బయ్య ఖాతరు చేయడు. లక్ష్యపెట్టడు. కాని కళ్ళతోనే ఇబ్బందై పోతోంది. అక్షరాలు ముఖం దగ్గరగా పెట్టి

చూస్తేనేగాని ఆనడంలేదు. తన కంటిచూపు లోపాన్ని సరిచేయాలం అద్దాలు పెట్టాలన్నాడు డాక్టరు. అందుకు అరవై, డెబ్బయి రూపా లవుద్ది అని తెలీడంతో అద్దాలుకి దండం పెట్టేసి అలాగే కళ్లు చికిలిం కొని, పేపరుమీద ముఖం పెట్టేసి రోజులు లాగించేస్తున్నాడు.

తను బోర్డు పెట్టిన వూరు, టౌను పక్కన మినీ టౌనులా ప్ర వృద్ధి చెందుతోంది. అక్కడ చుట్టుపక్కల ఫేక్టరీల్లో పనిచేసుకు బతి కూలీలు ఎక్కువ వున్నారు. టౌన్‌లో అద్దెలు భరించలేక వచ్చి మధ్యతరగతి వాళ్ళు వున్నారు. రిక్షావాళ్లూ, వాళ్ళ సంఘం ఆఫీ అక్కడే వుంది. ఒక పోలీసు స్టేషను. సినిమాహాలు కూడా ఆ మి టౌన్‌లో వున్నాయి. ఈ చుట్టుపక్కల ఎక్కడా 'టైపు చేయబడును' అ బోర్డు లేకపోవడంతో సుబ్బయ్యకి గిరాకీ బాగుంది.

అంతేగాక సుబ్బయ్య దగ్గర మంచి ఇంగ్లీషు వుంది. మం డ్రాఫ్టింగ్ వుంది. ఎలాంటి లెటరైనా, ఎలాంటి అప్లికేషనయినా ముందుగా రాసుకొనే పనిలేకుండా – ఏకంగా టైపు చేసేయగలడు ఊళ్ళో వుండే భూమి తగవులూ, ఆస్తి తగవులూ, ఇళ్ళపన్ను పెంచే తగ్గించమని మున్సిపాలిటీకి మొరపెట్టుకోడాలు, ఇంట్లో అద్దెకి ది ఇల్లు ఖాళీచేయమంటే చేయని చిక్కు తగవులూ, అప్లికేషను వ్రాయడ రాని నిరుద్యోగుల అప్లికేషన్లూ.... మొదలయిన గొడవలకీ, బాధల ఏడుపులకీ, ఎత్తుకు పై ఎత్తులకీ, మొట్టుకోళ్ళకీ, ప్రార్థనలకీ, హెచ్చ లకీ, దానికీ, దీనికీ.... తనే మేటర్ తయారుచేసి, టైపు చేసి, 'డబ్బు లెక్కువ నొక్కేస్తున్నాడు మునవాళ్ళకొడుకు' అనిపించుకోకుం వ్యవహారం నడుపుతూ రోజులు దొర్లిస్తూవుండగా --

ఇదిగో మధ్యలో నానకడుపు పోలీసు దొర్లుకుంటూ వచ్చి కథ అడ్డం తిప్పేడు.

ఇప్పటి పోలీసు తప్ప ఇంతవరకూ ఎవరూ పని చేయించుకొ డబ్బులెగ్గొట్టలేదు. డబ్బులిచ్చుకోలేనోళ్ళకి తను వూరక్కనే టై రైటింగ్ చేసిపెట్టేవాడు. అప్పుడు తను ఒక మంచిపని చేశానని తృ

కల్గేదే తప్ప. ఇసుమంతైనా బాధ కల్గేదికాదు. కాని ఈ పోలీసు యిలా అప్పలంగా పని చేయించుకు వెళిపోవడంతో కలుగుతోంది అపరిమితమైన బాధ.

పైసలు పోలీసుని ఆపి ఎందుకడగలేకపోయేడు తను?

భయం!

కరక్టే. అధికారి అంటే ఎక్కడలేని అణుకువ, భయం వున్నప్పటికీ ఆతని అంతరాంతరాల్లో ఏదో మూలని అధికారంటే కసి, కోపం కూడా వున్నాయి. అధికారంటే భయంతోనే రిటైర్‌మెంటు వరకూ వచ్చేశాడు గాని - ఏ ఒక్కసారయినా ఎదిరించిన పాపానికి పోలేదు. అధికారిని కనీసం తన కొలీగ్స్ ముందైన తిట్టే ధైర్యం లేకపోయేది. ఆఫీసరు తనని అవమానం, అవహేళన అన్యాయంగా చేస్తున్నప్పుడు - తను నోరు మాటాడకుండా తలవంచుకు నించున్నందుకు ఇప్పటికీ తనని తాను అసహ్యించుకుంటాడు. ఎదురు తిరగలేకపోతినే అని బాధపడతాడు. 'నాకు ఎదురు తిరిగే శక్తి ఎందుకివ్వలేదు' అని భగవంతుడి ముందు ఏడుస్తాడు.

ఎదురు తిరిగే శక్తి ఎవరూ ఇవ్వరనీ, ఎక్కడా అమ్మరనీ, ఆ శక్తి తన దగ్గరే వుందనీ తను తెల్సుకోలేనంతవరకూ అలా ఏడవక తప్పదు.

పోలీసుని ధైర్యంగా డబ్బులడగలేక లోలోపల ఏడ్చుకున్నాడు సుబ్బయ్య.

సరే అక్కడితో ఆగితే బాగానే వుణ్ణు. కానీ ఆగలేదు.

ఊళ్ళో కోడిపెట్టలని రుచిమరిగిన నక్క నాగాలేకుండా ప్రతి రాత్రి ఊళ్ళోకి వేంచేసినట్టు - బానకడుపు పోలీసుబాబు సుబ్బయ్యని ఆ రోజుతో వదిలిపెట్టలేదు. వరసగా నాలుగు రోజులు వచ్చి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా బోల్డు కాగితాలు టైపు చేయించేసుకు వెళ్ళేడు. ఆ నాలుగు రోజులూ ఏడ్చేడు సుబ్బయ్య లోలోన. రోజుకొక పూట తినేస్తోంది ఈ అరవ చాకిరి. శ్రమకి డబ్బులివ్వకపోయినా, కనీసం కాగితాల ఖర్చయినా ఇచ్చాడా అంటే అదీ లేదు. ఇలా అయితే ఇంట్లో గడిచినట్టే!

సుబ్బయ్య వరసగా ఆ నాలుగు రోజులూ జుత్తు పీక్కున్నాడు. తల నేలకేసి కొట్టుకున్నాడు. దేవుడి ముందు దండం పెట్టి లబోదిబో మన్నాడు. పెళ్ళాం మీద చిరాకుపడి తన్నేడు. తల్లిని తిట్టేడు. పెళ్ళికాని కూతుర్ని లేచిపొమ్మన్నాడు. చిన్నకొడుకుని చదువు మానేసి కూలి కెళ్ళ మన్నాడు. సుబ్బయ్యకి ఆ నాలుగు రోజులూ దయ్యం పట్టింది. పిచ్చి పట్టింది.

నాలుగు రాత్రులూ నిద్రలేదు. అయితే నాలుగోరోజు రాత్రే సుబ్బయ్యలో తెగింపు లాంటిది వచ్చింది. ఆవేశం ఉబికింది. పిడికిళ్ళు మంచంకండెను బాదేయి.

రేపు మళ్ళీ పోలీసు వస్తే, 'పైసలు డిమాండు చేయకుండా వది లేద్ది లేదు. ఎవడి బాబుగాడి సొమ్మురా ? నిన్ను వదల్నుగాక వదల్ను' అని అనుకున్నాడు. అనుకోడం ఏమిటి-గట్టిగా కేకలు వేశాడు. సుబ్బయ్య అలా ఎప్పటినుంచి అరుస్తున్నాడో-తల్లీ, పిల్లలూ అతని మంచంచుట్టూ చేరి భయంతో, ఏడుపుతో అతన్ని డిస్టర్బ్ చేసేటప్పటికి - తేరుకొని సిగ్గుపడి 'ఏమిలేదు, పొండి' అని కసిరి దుప్పటి ముఖం మీదకి లాగేసు కున్నాడు. ఇంట్లో వాళ్ళంతా అతనికి మతి చెడిందనుకొని నిశ్శబ్దంగా ఏడ్చేరు.

* * *

మరుసటి రోజు మామూలుగా తెల్లవారింది. 'ఇచ్చట పైపు చేయ బడును. బోర్డు మామూలుగానే మెడికల్‌షాపు వరండా మూలని లేచింది. మామూలుగానే సైకిలు మీద పోలీసుబాబు హాజరు !

ముందుగానే డబ్బులు డిమాండు చేద్దామనుకున్నాడు సుబ్బయ్య. కాని డిమాండు చేయలేకపోయేడు. గప్‌చిప్‌గా బండెలు కాగితాలు పైపు మొదలెట్టాడు. పైపుచేస్తున్నాడేగాని తన తల పేలిపోతోంది. చెమటలు పట్టేస్తున్నాయి.

అడగాలి.... టప్‌టప్.... అడగాలడగాలి.... టప్పటప్. టప్‌టప్.... డబ్బులడగాలి.... టప్‌టటప్‌టప్పటప్‌టప్.... డబ్బులడగకుండా వదల

గూడదు.... టప్‌టప్ టప్పటప్ టప్‌టప్ప టప్‌టప్....వదలనుకున్నా అవుతుందా....

షేపు చేసిన కాగితాలు పోలీసు చేతిలో పెడుతూ అడగాలనుకున్న దానికి నాందిగా చిన్నగా సకిలించేడు. ఆ సకిలింపు పోలీసు చెవులకి సోకనట్టు నిర్లక్ష్యంగా కాగితాలు పట్టుకొని పోబోయేడు.

"ఏవండోయ్" అన్నాడు నెమ్మదిగా సుబ్బయ్య.

ఏమీ వినబడనట్టు పోతున్నాడు పోలీసు.

పోలీసు నాలుగడుగులు అప్పుడే దాటేసేటప్పటికి - కంగారుగా, ఒక్కసారిగా 'పోలీసుగారోయ్' అని పిలిచేడు. అది పిలవడం కాదు. అరవడం!

అరవడం వల్ల సుబ్బయ్య అలిసిపోయేడు. గొంతుకలో దప్పిక. గుండె దడదడ!

ఆ పెను పిలుపుకి బాంబు పడ్డట్టు పోలీసు ఆగిపోయేడు. సుబ్బయ్య కేసి మెడ తిప్పి చిత్రంగా, ఆశ్చర్యంగా చూశేడు. 'ఏచేముడ్' తో సుబ్బయ్యను చేరేడు.

"ఎందుకలా అరిసినావు. నాకేటి సెవుడా!" పోలీసు నవ్వుతూనే అన్నా అది మందలింపులానే తోచింది సుబ్బయ్యకి.

"అబ్బె! నేనేం అరవలేదండీ....అరిచానా!.... భలేవారే....పిలిచానండీ బాబూ పిలిచాను....ఎందుకు పిల్చానంటే మరేంలేదు....ఏదో *ఒక్కరోజంటే ఫర్వాలేదుగాని....రోజూ ఇలా....*" నసిగేడు సుబ్బయ్య తనవెనుక చేయిపెట్టి గోక్కుంటు

శ్రమకి డిమాండు చేసే పద్ధతి అదేనా? అలాగేనా తను డిమాండు చేద్దామనుకున్నది?

"నాకేటి తెల్దండీ. యస్సయిగోరు పంపిస్తున్నారు - నానొస్తున్నాను అంతే"

"అలాగంటే ఎలాగండీ"

"మరెలాగ! సెబ్తున్నాగదా - నాకేటి తెల్దూ, యస్సయిగోరు ఆర్డరూ అని"-- ఇందులో నాదేమీ లేదు. నేను నిమిత్తమాత్రుణ్ణి అని తెలియజేశాడు పోలీసు.

"మరికి నన్నెళ్ళమంటారా సుబ్బయ్యగారో"

"అయ్యో చిత్తం, అలాగే వెళ్ళండెళ్ళండి" అన్నాడు సుబ్బయ్య.

"యెళ్ళడంకాదు, యల్లిరండనాల" అని నవ్వుతూ పోలీసు బాన కడుపు వేసుకొని సైకిలెక్కి పోతుండగా.... పరుగున వచ్చి పదేళ్ళ అబ్బాయి సుబ్బయ్యని డబ్బులడిగేడు. అంతే. తారాజువ్వలా లేచేడు. సుబ్బయ్య. ఎప్పుడూ రాని కోపంతో, ఎన్నడూ రాని తిట్లతో ఆ అబ్బాయి పై పడ్డాడు. పోలీసోడిపై పడాల్సింది పోయి కొడుకుపై పడ్డాడు సుబ్బయ్య. పోనీ వాడు పోలీసు కొడుకుకూడా కాదు. తన కొడుకు.

సుబ్బయ్య గుండెలు బాదుకుంటూ 'అదుగోరా. అదుగో. నా కష్టం, నా శ్రమ సర్వం అదిగో ఆ ఎర్రటోపి నాకొడుకు దోచుకుపోతు న్నాడ్రా. నా దగ్గరింకేం డబ్బుల్రా. నీవు, మీ అమ్మ, అక్క - అంతా కలిసి గంగలో దూకి చావండి. పోండి పోపోరా, పోతావా లేదా దొంగ రాస్కెల్" అని చేయి విసిరేడు.

దొంగరాస్కెల్ దెబ్బ తప్పించుకొని ఏడ్చుకుంటూ వెళ్ళిపోయేడు.

"ఏంటయ్యో అలా కేకలేస్తున్నావ్" అంటూ వచ్చేడు మెడికల్ షాపు ఓనరు వర్మరాజు.

"చూశారా.... వాడు చేసింది"

"ఎవరూ మీ అబ్బాయా?"

"అయ్యో! మా అబ్బాయి కాదండి, పోలీసు"

"పోలీసా.... ఏం చేశాడేమిటి?"

నాలుగైదు రోజులబట్టి ఏం చేసింది, జరిగిందంతా చెప్పేడు సుబ్బయ్య.

వర్మరాజు అంతా విని 'అందులో ఆశ్చర్య పోవాల్సిందేమి లేదు. అది లోకన్యాయం' అన్నాడు.

"బస్సెక్కినా, బండెక్కినా, సోడా తాగినా, కాఫీ తాగినా, నా దగ్గర తలనొప్పికి మాత్రలు తీసుకున్నా పోలీసులు డబ్బులివ్వరు. ఒకవేళ పొరపాటున వాళ్ళిచ్చినా డబ్బులు తీసుకునే పొరపాటు చేయగూడదు మనం" అన్నాడు.

"మీరన్న దాంట్లో అర్థంలేదు. బ్లాక్‌మార్కెటింగో, దాటకాప్ పనో చేసేవాడు పోలీసోడికి లొంగాలి. నేనెందుకు లొంగాలి? నా శ్రమని వాడి కెందుకు దారపొయ్యాలి?"

"ఆరె పిచ్చోడా, పోలీసులు తల్చుకుంటే మంచివాళ్ళని కూడా ఏ కేసులోనో ఇరికించేసి కటకటాల వెనక తోసెయ్యగలరు. ఆ పవరు ఆళ్ళ కుందయ్యా బాబూ"

"అలాని నన్ను వూరుకోమంటారా? సరే, వూరుకుంటానండీ. నా పెళ్ళాం, పిల్లలు ఏం తింటారు? సరే తింటం మానేసి చస్తామండి. మీ అప్పు ఎగ్గొట్టేస్తాను. మీరు ఊరుకుంటారా!....ఊరుకోరు కదా ఇపుడు చెప్పండి ఏం చేయమంటారో నన్ను"

ఎదుటివాడి సమస్య మీద ఎంత నీతి కబుర్లయినా, ఎంత హితబోధైన చేయొచ్చు. తన దాక వస్తేగాని ఏదైన తెలీదు. సుబ్బయ్య ఇంతా తోడి తన అప్పుకే ఎసరు పెట్టబోతున్నాడని అనవసరంగా బెదిరి- 'ఏం చేస్తారో మీ ఇష్టం. నాదేముంది. నా అప్పు మాత్రం వెంటనే తీర్చే యండి. డబ్బు చాలా అవసరం.'—అని సీరియస్‌గా అనేసిఅక్కడ నించి నిష్క్రమించేడు. వర్రాజు.

వర్రాజు ఎందుకంత సీరియస్ అయిపోయేడో తెలీక గాభరా పడ్డాడు సుబ్బయ్య.

తనకింక షేవు చేయబుద్ది కాలేదు. దుకాణం కట్టేసి అలా నెత్తి మీద చేయ్యేసికూర్చున్నాడు. తనకేం చేయాలో పాలుపోవటం లేదు. టైము రెండు గంటలు దాటుతున్నా ఇంటికి భోజనానికి వెళ్ళకుండానే అలా కూర్చొని వుండి పోయేడు.

ఆ సమయంలో—

ఉద్రేకంగా స్లోగన్సు కొడుతూ పెద్ద ఊరేగింపు రోడ్డు వెంబడి వెళ్ళడం చూశాడు.

వాళ్ళంతా కార్మికులు. సమ్మె జేస్తున్నారు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్రతి సైకిలుకి ఎర్ర జెండా. వెయ్యి సైకిళ్ళ ర్యాలీ అది. బ్రహ్మాండమైన ఊరేగింపు.

సుబ్బయ్య ముందునుంచే ఊరేగింపు వెళ్ళిపోయింది. ఊరేగింపు వెళ్ళిపోయినా వారి నినాదాలు తన చెవుల్లో ఇంకా మార్మోగుతునే వున్నాయి.

ఆ ఊరేగింపు అతనిలో ఆలోచనలను రేపింది.

పట్నానికి పదిమైళ్ళ దూరంలో వున్న ఒక కంపెనీలో సమ్మె. వీళ్ళంతా అక్కడ పని చేస్తున్న కార్మికులు. సమస్యను పరిష్కరించు కోవాల్సింది కార్మికులు, యాజమాన్యం. బాగుంది, మరి వీళ్ళు ఆ పని చేయకుండా ప్రజల మధ్య కొచ్చేసి వీధి వీధులా, వాడ వాడలా ఊరేగింపు లేమిటీ? అర్థముందా?

అర్థమవలేదు సుబ్బయ్యకి.

ఊరేగింపుకి వెనకబడిన ఒక కార్మికుడు గబగబా పోతుంటే అతని పై కేకల్న ఆపేడు సుబ్బయ్య. తన అనుమానం వెలిబుచ్చేడు సుబ్బయ్య.

"చూడండి. ఊరేగింపు ఎందుకంటే ప్రజల సానుభూతి, సహకారాల కోసం, చేయూత కోసం. యాజమాన్యానికి ప్రభుత్వ అండదండలూ, అంగబలం, ఆర్థిక బలం వుంటే శ్రామిక వర్గానికి బలమంతా తన వర్గ ప్రజలే" అని చెప్పి సైకిలెక్కి వెళ్ళిపోయేడు, కార్మికుడు.

ఆ మాటల బట్టి ఆలోచిస్తే అన్యాయం, అధర్మం ఎక్కడున్నా ప్రజలు తిరగబడతారన్నది అర్థమయింది సుబ్బయ్యకి;

సుబ్బయ్య ఆలోచించేడు. తన గొడవా అంతేగా. తనను పీడిస్తున్న పోలీసు సంగతి వరాల్రాజుకి తప్ప మరెవరికీ తెలీదు. అందరికీ తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా వుందని గ్రహించేడు.

ఊళ్ళో అందరితో తనకి ఇంచుమించు పరిచయాలు వున్నాయి. అందరిలోను తను సదభిప్రాయం సంపాదించే వున్నాడు. అంచేత ముఖ్యమైన వాళ్ళు అనుకున్న వాళ్ళందరి దగ్గరికీ సుబ్బయ్య వెళ్ళేడు. తను వెళ్ళిన వాళ్ళలో రిక్షావాళ్ళున్నారు, కార్మికులున్నారు, విద్యార్థులున్నారు.

తను వున్నది అడవిలో కాదు, ప్రజల మధ్య అనుకున్నాడు సుబ్బయ్య గర్వంగా.

* * *

రోజూ వచ్చినట్టే మరుచటి రోజు కూడా దానకపుప పోలీసు వస్తాడనుకున్నాడు. అయితే రాలేదు. ఆ తర్వాతరోజు కూడ ఉదయం గాని, మధ్యాహ్నంగాని, సాయంత్రంగాని రాకపోడంతో 'మరిక వాడు రాడు. పోలీసు పీడ పూర్తిగా విరగడయినట్టే' అనుకున్నాడు సుబ్బయ్యా.

కాని రాత్రి ఏడు గంటలకి పోలీసు వచ్చేడు!

రాగానే సుబ్బయ్యా పోలీసుని ఏమీ మాటాడనీయకుండా ఇలా అన్నాడు—"లాభం లేదండి, పోలీస్‌గారూ. నాకు ఖాళీ లేదు. ఈసారే కాదు, ఎప్పుడూ నా దగ్గరికి రాకండి. దయచేసి మరో చెప్పు మిషను చూసుకోండి బాబ్బాబు."

"అది కాదయ్యా...."

"మరేం అనకండి. నా మాట వినండి. ఈ చెప్పు మిషను నా జీవనోపాధి. ఈ మిషను చప్పుడు చేస్తేగాని నాకు సాగదు. నా కుటుంబం గడవదు. ఈ ముండ మిషను కన్నా మరో గత్యంతరం లేదు. దీని పై అన్నీ పోను నాలుగైదు రూపాయలైనా వస్తుంటాయా, లేదాని ఈ ముసలి కళేబరం ఎదురు చూస్తుంటుంది. పొట్టకోసమని నాలుగురాళ్ళు సంపాదిద్దామని నాలుగు కాగితాలు చెప్పు కొడుతుంటే—ఆ నాలుగు కాగితాల్లో మూడు కాగితాలు మీవే అయితే నా కుటుంబం ఏం తింటుంది చెప్పండి. అప్పులవాళ్ళు వూరుకుంటారా చెప్పండి. చెప్పు బాబూ, మీ ఎస్సయితో ఇలాగే అన్నానని చెప్పు. నన్ను అర్థం చేసుకోండి. నన్ను బతకనీయండి."

"అబ్బా! నా మాట వినవయ్యా బాబూ నానేం టయిపింగు పనిమీద రాలేదు. యస్సయ్యిగారు మిమ్మల్ని తోలుకు రమ్మండు. అందుకొచ్చి నానంటే ఇనకుండా నీ సొదనీది."

అంతవరకూ ఒళ్ళు మంటమీద ధైర్యంగా మాటాడుతున్న సుబ్బయ్యా 'యస్సయ్‌గారు తోలుకు రమ్మన్నా' డనడంతో నీరసం, గుండెదడతో కూలబడిపోయేడు.

"ఎందుకు?"

"నాకు తెలు. ఏదో మాటాడ్డానిగ్గావాల."

"ఇప్పుడేనా?"

"ఇప్పుడే."

"అయితే....పద."

పోలీసు వెనక బయల్దేరాడు సుబ్బయ్య.

* * *

రోడ్డుపై మునిసిపాలిటీ దీపాలు చీకటిని పారద్రోలలేక పోతున్నాయి. రద్దీ తగ్గి జనప్రవాహం కాస్త పలచబడుతోంది. బీటు పోలీసు రోడ్డు పక్కనున్న చిల్లర దుకాణాల్లో చిల్లర డబ్బులు నొల్లుకుంటున్నాడు. ఒక సిటీబస్సుని మరో సిటీబస్సు జనాన్ని కుమ్మేసికొనైనా ఓవర్‌టేక్ చేయాలనే దీక్షతో పోరాడుతూ పోతోంది. అన్ని కొట్లకన్నా బ్రాకెట్ కొట్లు, సారాయి దుకాణం సందడిగా వున్నాయి.

సుబ్బయ్య పోలీసు వెనక నడుస్తున్నాడు.

యస్సయ్‌తో నాన్చుడు లేకుండా నిర్భయంగా, కుండ బద్దలు కొట్టినట్టు మాటాడ నిశ్చయించుకొని మనసులో రిహార్సలు వేసుకున్నాడు. ఎంత మొండి ధైర్యం తెచ్చుకుంటున్నా, స్టేషను దగ్గరపడుతున్న కొలది గుండెదడ హెచ్చవసాగింది.

పోలీసు స్టేషనని తెలియజేసే బోర్డు నెత్తిమీది బల్బు కాంతివంతంగా అధికారమదంలా వెల్గుతోంది. స్టేషను పాడుబడిన పిశాచాల ఇల్లులా నిశ్శబ్దంగా వుంది.

సుబ్బయ్య యస్సయ్ గదిలోకి అడుగెట్టేడు.

"ఇతనే సార్ సుబ్బయ్యంటే" అన్నాడు వెనకవున్న పోలీసు.

సుబ్బయ్య రెండు చేతులెత్తి దండం పెట్టేడు.

యస్సయ్ చేతులెత్తకుండా, సింపుల్‌గా 'నమస్తే' చెప్పి — 'కూర్చోండి' అన్నాడు.

కూర్చున్నాడు సుబ్బయ్య.

యస్సయ్ అంటే తనేదో భయంకరాకారం వూహించుకొని భయపడ్డాడు. గాని మామూలుగానే వున్నాడనిపించింది సుబ్బయ్యకి.

యస్సయ్ వయసు నలభై దాటదు. తెల్లగా, పొడవుగా, బలంగా వున్నారు. తనతో ఎంతో మర్యాదగా, ఆప్యాయంగా మాటాడేరు. రిటైరవకముందు చేసిన నౌకరీ వివరాలు కుతూహలంగా అడిగి తెల్సుకున్నారు. ఎంతమంది పిల్లలూ, ఏం చేస్తున్నారు, నివాసం ఎక్కడ వగైరా వివరాలు, విషయాలు పోలీసు అధికారిలా అడగలేదు. ఒక స్నేహితునిలా అడిగేరు. అయినప్పటికీ సుబ్బయ్య సంతోషించలేదు.

"తమరెందుకు పిల్చేరు?" గౌరవంగా ఇంగ్లీషులో అడిగేడు సుబ్బయ్య.

సహజంగా యస్సయ్‌గారు ఒక చిరునవ్వు నవ్వి నెత్తిమీద అరచేత్తో తడుముకున్నారు. తడుముకున్న చోట తల వెంట్రుకల్లేవు. పచ్చని అడవి మధ్య నిప్పంటుకొని ఆ ప్రాంతమంతా తెల్ల మైదానమైపోయినట్టు అతని నెత్తిమీద జుట్టు పూర్తిగా వూడిపోయింది. వస్తున్న అక్రమ ఆదాయంతో సమానంగా వెంట్రుకలు వూడిపోతున్నందుకు బాధపడి, వూడకుండా వుండడానికి చేయాల్సిందల్లా చేశాడు. ఇక చేసేదేమీ లేక ఆ నున్నటి స్థలాన్ని తడుముకోడం ఆరంభించేడు. ఇప్పుడది అలవాటుగా మారిపోయింది.

"ఎందుకు పిల్చానంటే మరేం లేదు సుబ్బయ్యగారూ.... మాకో సమస్య వచ్చి పడింది...."

అధికారులకి సమస్యలా! ఎంతమాట!

"మీకు సమస్యలేమిటి సార్"

"అలా అనకండి. సమస్యలు ఎవరికైనా ఒకటే. ఇంతకీ నే చెప్పేదేమిటంటే సుబ్బయ్యగారూ.... ఈ వూళ్ళో అరాచకాలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు, అల్లర్లు పెరిగిపోడంతోపాటు మీకు చెప్పకూడదు గాని నక్సలైట్లకి సెంటరైపోతోంది ఈ వూరు. ఇన్ని సమస్యలచేత మా దగ్గర కేసులు హనుమంతుని తోకలా పెరిగిపోతున్నాయి. అన్నీ కాకపోయినా, ఇంపార్టెంటు లెటర్సు, కరస్పాండెన్సు వగైరా టైపు చేయక తప్పదు. ఇంతవరకూ అడిగిన వెంటనే కాదనకుండా ఇచ్చిన కాగితాలను టైపు చేస్తూ వచ్చారు. చాలా థాంక్స్...."

"అదికాదు...."

"మీరేం చెప్పబోతున్నారో నా కర్థమయింది. మీకు జీవనాధారం ఆ షైపు మిషనే. ఒప్పుకున్నాను. అందుకే మిమ్మల్ని మధ్యలో మా కాగితాలిచ్చి మీ పేరాలని చెడగొట్టదలచుకోలేదు. ఎంతైనా నోటి దగ్గర తిండి పడగొట్టామటండీ. కొన్ని సీక్రెట్ లెటర్స్ పబ్లిగ్గా టైపు చేయించడం కూడా మాకు మంచిది కాదు. వీటన్నిటిబట్టి ఆలోచించి ఒకనిర్ణయాని కొచ్చాం. ఏమిటంటే ఎంతయినా మీరు టైపింగు వర్కు ఈ వార్ధక్యంలో రాత్రి ఎనిమిది గంటలదాకా చేయలేరు. మిషను రాత్రి ఎనిమిది గంటల నుంచి ఖాళీ గాబట్టి అది రోజూ వరాల్రాజు షాపులో తెల్లారేదాకా పడుండే బదులు మా స్టేషన్‌లోనే అట్టిపెడతాం. తెల్లారి ఎనిమిదో గంటకి మిషను మీ దగ్గరికి మామూలుగా వచ్చేస్తుంది. మాక్కావల్సిన పనులు మేమే రాత్రులు చేసుకుంటాం. మిమ్మల్ని ఇబ్బంది పెట్టం. మిషను తీసు కెళ్ళడం, తేవడం అంతా మావాళ్ళే. మీరేం శ్రమపడక్కర్లేదు.... నా ఐడియా యెలా వుంది?.... చూడండీ ఈ ఎడ్జెస్టుమెంటు ఎన్నాళ్ళో కాదు - మాకు టైపు మిషన్ శాంక్షన్ అయ్యేదాక. అంతవరకూ మీరు మాకు సాయం చేయాలి. కాదనకండి. మా సొంతానికి అడగటంలేదు. శాంతి భద్రతల రక్షణ కోసం, దేశం కోసం, ప్రభుత్వ అధికారిగా అడుగుతున్నాం. ప్రభు భక్తి, దేశభక్తి అనేది పోలీసుల కొక్కరికేకాదు. యావన్మంది ప్రజలకూ ఉండాలన్న సంగతి గుర్తుంచుకోండి."

"అదికాదు సార్...."

"ప్లీజ్ సుబ్బయ్యగారూ.... మీ దగ్గర నుంచి నేను నెగెటివ్ రిప్లయ్ వినదల్చుకోలేదు. మా మంచితనం, మా ప్రార్థన అర్థం జేసుకోండి. నిజానికి మిమ్మల్నీ క్షణంలో బొక్కలో తోసి టైపు మిషన్ని స్వాధీనం చేసుకొని మీపై తప్పుడు కేసు బనాయించడం - మిమ్మల్ని ప్రార్థించడం కంటే చాలా ఈజీ, సుఖం మాకు. కాని మీరు వయసులో పెద్దవారు. అంతవరకూ పరిస్థితులు వెళ్ళడం మాకు ఇష్టంలేదు.... నాకు తెల్సు మీరు వెళ్ళనీయరు" అన్నాడు యస్సయ్ నెత్తి మధ్య తడుము కుంటూ అతి శాంతంగా నవ్వుతూ.

రెండు నిమిషాల భయంకర నిశ్శబ్దంతోపాటు - సుబ్బయ్య తల పైన ఫేన్ తాలూక కీచు కీచు శబ్దం, సుబ్బయ్య గుండెల్లో పీచు పీచు శబ్దం.

"మీరేమీ చెప్పడంలేదు.... నా కవతల బోల్డు పనుంది.... సరే సుబ్బయ్యగారూ.... మీ మౌనం అంగీకారంగా భావించి సెలవు తీసుకుంటున్నాను. ఓ. కె." అని లేచి, టోపీ పెట్టుకొని, మోటారు బైకు స్టార్టు చేసి వెళ్ళిపోయేడు - సుబ్బయ్యను గదిలో ఒంటరిగా వదిలేసి.

* * * *

మరుసటిరోజు —

రాత్రి ఎనిమిది గంటలకి. సరిగ్గా ఎనిమిది గంటలకి జానకయ్య పోలీసు వచ్చేడు. టైపు మిషన్ తీసుకు వెళ్ళడానికి రిక్షాలో వచ్చేడు.

ఆ సమయంలో —

అక్కడ ఆ టైపు మిషనూ, సుబ్బయ్యా మాత్రమే కాదు, చాలా జనం కూడా వున్నారు.

మిషన్ మోయించుకెళ్ళడాని కొచ్చిన జానకయ్య కిందకి దిగ్గానే జనం అతడి చుట్టూ, ఆ టైప్‌మిషన్ చుట్టూ మూగసాగేరు.

నిబ్బరంగా నిల్చున్న సుబ్బయ్య ముఖంలోకి చూడగానే జానకయ్యకి సంగతంతా అర్థమైపోయింది. అంతే!

మారు మాటాడకుండా వెనక్కి తిరిగి రిక్షా ఎక్కేసేడు.

రిక్షా రోడ్డెక్కుతుంటే జనం గొల్లుమన్నారు.

తర్వాత —

గొడవ ఎంతవరకూ వెళ్ళినా సుబ్బయ్య మాత్రమిక ఒంటరివాడు కాడు. ఇక తనకేం భయంలేదు.